# కొత్తగా ఆలోచిద్దాం!

## యువత నుండి యువత కొరకు




కార్తికేయ

Kothagaa Aaloochiddam !

*Karthikeya*

**కొత్తగా ఆలోచిద్దాం!**

కార్తికేయ

e-mail : karthikeya.actor@gmail.com

ముద్రణ : **ఏప్రిల్, 2014**

వెల : రు. 120/-

బొమ్మలు : **మృత్యుంజయ్**

కవర్ డిజైన్ : **ఇప్పా సతీష్‌కుమార్**

డిటిపి : **శ్రీనివాస్**

## అంకితం

మిత్రుడు నర్రా వీరేంద్రనాథ్ కు

**డా॥ రాళ్ళబండి కవితా ప్రసాద్**
సంచాలకులు

**సాంస్కృతిక శాఖ**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
హైదరాబాద్

## "ది సౌండ్ ఆఫ్ ది యూత్!"

"బాల్యానికి రక్షణ, యౌవనానికి క్రమశిక్షణ

వార్ధక్యానికి గౌరవం, ఇచ్చేదే నాగరిక సమాజం"

ఇది ప్రాచీన గ్రీకు సూక్తి.

సమాజం అంటే బాల్య, కౌమార, యౌవన, వార్ధక్యం కలిగిన సమూహం. ప్రతి ప్రాణి ఈ దశల్లోంచి వెళ్లాల్సిందే. కొన్ని ప్రాణులు కొన్ని దశల్లోనే జీవితాన్ని ముగిస్తాయి. చెట్లు, కీటకాలు, పక్షులు, జంతువులు ఇవన్నీ జీవిస్తూనే ఉంటాయి. సుఖిస్తూ – దుఃఖిస్తూ మరణిస్తూంటాయి.

వీటిల్లో మనిషి విలక్షణమైన జంతువు. విలక్షణమంటే ఇవ్వాళ భూమ్యాకాశాల మీద పెత్తనం చెలాయించే రారాజు.

రాజు ఒక్కడే ఉంటాడు. కానీ ప్రతి మనిషీ తాను రాజుననుకోవడంలోనే ఉన్నది సమస్యంతా.

మనిషికి బాల్యం, కౌమారం, యౌవనం, వార్ధక్యం దశల్లో ఆలోచనల్లో మార్పుంటుంది. భాషలో మార్పుంటుంది. ప్రవర్తనల్లో మార్పుంటుంది.

ఇప్పుడు మనం ఆలోచనల గురించి పుస్తకం చదవబోతున్నాం. రాసింది కార్తికేయ. నవయువకుడు, పాతికేళ్ల పడుచువాడు.

అంటే అతని స్వర్గం ఈనాటి యువస్వరం!

కార్తికేయ, 'కొత్తగా ఆలోచిద్దాం!' అని పుస్తకానికి టైటిల్ పెట్టాడు. పుస్తకం పేరులో యౌవనం తాలూకు 'ఫ్రండ్లీకమేండ్' కనబడుతుంది కదా.

పేరులోనే కాదు. లోపలికెళితే ప్రతి పదంలోను, ప్రతి వాక్యంలోను, ప్రతి అధ్యాయంలోనూ 'ది సౌండ్ ఆఫ్ యూత్' వినిపిస్తుంది. కొన్నిచోట్ల చెవులు అదిరిపోయేలా ప్రతిధ్వనిస్తుంది కూడా!

"సరదాకోసమైనా వీలైనన్ని ఎక్కువ ప్రయోగాలు చెయ్యండి. ఏడుపు ముఖం వేసుకుని కూర్చునేవాళ్లకన్నా సరదాగా ఉండే వాళ్లే ఎక్కువ కొత్త ఆలోచనలు చేస్తారు..."

ఈ వాక్యాలు ఎంత ముచ్చటగా ఉన్నాయి. 'కార్తికేయ' లాంటి యువకుడు ఇలా అనడంలోనే 'డ్యూటీ' తో పాటు 'బ్యూటీ' కనిపిస్తుంది.

"ఒక సినిమాని ప్రేక్షకుడిగానేకాక రచయితగా, నాయకుడిగా, ఒక చిన్న పిల్లవాడిగా, ఒక మాస్ ప్రేక్షకుడిగా, ఒక మేధావిగా, ఒక కెమెరామెన్‌గా అన్ని కోణాలనుంచి చూసినప్పుడు చాలా విషయాలు లోతుగా అర్థమౌతాయి." ఇది 'మల్టీ డైమన్షనల్ థింకింగ్'. ఇది ఇప్పటి యువత మిస్ అవుతోంది.

'నిందించడం అనేది అతి భయంకరమైన అంటువ్యాధి. చెవుల ద్వారా వ్యాపిస్తుంది' ఇది యువత అనుక్షణం స్మరించాల్సిన వాక్యం.

కార్తికేయ రచనా శైలి యువతరం శైలి. మాట్లాడుకుంటున్నట్లుంటుంది. అలాగే ఉండాలి కూడా. ఆ శైలిలో ఒక వేగం ఉంది. యౌవనరాగమూ ఉంది.

నా చిన్నప్పుడు మా నాన్నగారికి ఓ ఉత్తరం రాశాను. 1976 ప్రాంతంలో అనుకుంటాను. 'డియర్ ఫాదర్' అని రాస్తే ఆయన చాలా బాధపడ్డారు. 'మహారాజశ్రీ గౌరవనీయులైన నాన్నగారికి' అని రాయాల్సిన సాంప్రదాయాన్ని తోసిపుచ్చి 'డియర్ ఫాదర్' అని రాస్తావా అని ఛడామడా తిట్టారు. ఆయనే కాదు ఇల్లంతా ఊరంతా తప్పుపట్టారు. ఇప్పుడు 2014లో మా పిల్లలు నన్ను "హాయ్ డాడ్" అని పిలుస్తుంటే నాకు సరదాగానే ఉంది. అది యువభాష! ఆనందిద్దాం!

ఒక యువస్వరం భాస్వరమై పలుకుతోంది. ఒక యువవాణి వీణాల పాడుతోంది. ఒక యువ ఆలోచనాధ్వజం రెపరెపలాడుతూ ఎగురుతోంది.

ఆ యువమూర్తి పేరు 'కార్తికేయ!' వ్యక్తిత్వవికాస రచనా ప్రపంచంలోకి సాధువాదాలతో స్వాగతం పలకండి.

'కార్తికేయ' రచన ప్రతి ఒక్కరినీ సమర్థంగా ప్రభావితం చేస్తుందిన నా ప్రగాఢ విశ్వాసం. అది సత్యం కూడా! సెబాష్ కార్తికేయ!



**రాళ్ళబండి కవితా ప్రసాద్**

## LIKE లు, COMMENT లు, SHARE లు

అమ్మా, నాన్న

రమేషన్న

అంజనీ ప్రసన్న

చైతన్య దేవినేని

మాధురి

మృత్యుంజయ్

నా గురువులు

నాతోటి విద్యార్థులందరూ...

**– కార్తికేయ**

## విషయ సూచిక

### మొదలు

కొత్తగా ఆలోచించడం అంటే............................... 13
అపోహలు................................................ 15
ట్రెండ్ ఫాలో కాకు...................................... 20

### *Facts*

ఓటమి కథలు.............................................. 25
సృజనాత్మక వ్యక్తులలో సారూప్యంగా కన్పించే విషయాలు 19
సిసిరో – ఆరు తప్పులు..................................... 67
కొన్ని అద్భుతమైన వెబ్‌సైట్‌లు.............................. 84
కొత్తగా ప్రయత్నించిన కొంతమంది కథ.................... 132
మీకు తెలుసా?........................................... 118
లింకులు.................................................. 147
సచిన్.................................................... 122

### అలవాట్లు

చిన్న పుస్తకం............................................ 37
మొదటి 30 నిమిషాలు.................................... 59
కలల్ని రికార్డు చేయండి................................ 73
రెండవ వాటం............................................ 107

### పరీక్షలు

అనాలజీ.................................................. 55
Sub conscious writing.............................. 71
పంచేంద్రియాలు.......................................... 64
పదాలు కథలు........................................... 83
వెబ్‌సైట్లు.............................................. 99

నీవే దేవుడవైతే................................ 104
హీరోయిజం........................................ 124

## టెక్నిక్‌లు

MULTIPLE INTELLIGENCE.............................. 33
CHALLENGE THE ASSUMPTIONS.................... 41
అనాలజీ............................................ 51
బైక్‌నుంచి జీవితంలో నేర్చుకోదగ్గ పాఠాలు................. 53
SUB CONSCIOUS.................................. 69
రివర్సల్........................................... 102
మైండ్ మ్యాప్...................................... 109
SCAMPER.......................................... 129
విభజించు పాలించు................................. 134

## కబుర్లు

శరీరం – ఆరోగ్యం.................................. 45
విమర్శలు........................................... 38
మానిటరీ ప్లాన్..................................... 57
వాయిదా............................................ 74
ఏమి కావాలి? ఏమి చేయాలి?........................... 76
LOVE FAILURE.................................... 79
జనరలైజ్ చేయొద్దు.................................. 82
నీ ఉద్యోగం చిన్నది అనుకోకు............................ 97
ఇంటర్నెట్ జాగ్రత్తలు................................. 98
సాకులు............................................ 116
హార్డువర్క్ స్మార్ట్ వర్క్................................ 120

సృజనాత్మక వాతావరణం.................................. 135
ఈ దేశాన్ని మార్చేద్దాం...................................... 137

## దృక్పథం

సక్సెస్ - ఫెయిల్యూర్.................................. 26
పసితనాన్ని నిద్ర లేపండి.................................. 28
సరదాగా .................................................. 30
నువ్వు నువ్వే.............................................. 49
విస్తృతంగా ఆలోచించు.................................. 61
3H.......................................................... 77
రూల్స్ బద్దలుగొట్టు...................................... 87
బూతు పురాణం.............................................. 91
ఓటమి భయం.................................................. 95
వినడం ఒక కళ.............................................. 127
రిస్క్ చేయాలి................................................ 140



# కొత్తగా ఆలోచించడం అంటే ఏమిటి?

## క్రీ.పూ. 1,50,000

అనగనగా ఒక హీరో. తనతోపాటు మరో 20మంది ఉండేవాళ్లు. వారిలో చిన్న పిల్లలు, పెద్దలు, ఆడవాళ్లు అన్ని వయసుల వాళ్లున్నారు. వీరు ఎక్కడికి వెళ్ళినా సాయంత్రానికి తిరిగి రావాలి. ప్రపంచంలో తన లాంటి వాళ్లు 20మంది మాత్రమే ఉన్నారు. చీకటి పడిందంటే క్రూర మృగాల దాడిని తప్పించుకోవడం కష్టం. తన వాళ్ళను, ఎలాగైనా వాటి నుంచి రక్షించుకోవాలని తపనపడుతున్నాడు. అందుకు మృగాల నుండి తప్పించుకునే విధంగా ఒకపద్ధతిని కనిపెట్టాడు. మృగాల సమాచారం ఒక్కరికి తెలియగానే ఇంకొకరికి తెలియజేయడానికి సంజ్ఞలు ఇవ్వడం మొదలుపెట్టాడు.

అప్పుడే ప్రపంచ చరిత్రలో ఒక అద్భుతం జరిగింది. సృష్టిలో మొదటిసారి ఒక జంతువు తాను అనుకున్నది, గొంతుద్వారా పూర్తిస్థాయి సంజ్ఞలు ద్వారా తెలియజేయడం మొదలుపెట్టింది. రానురాను గొంతుతో అవసరానికి తగ్గట్టుగా రకరకాల శబ్దాలు చేయడం మొదలైంది. చివరకి ఒక్కో గుంపు, ఒక్కో రకమైన శబ్దాలు చేసేంతగా జరిగింది ఆ మార్పు.

..................................................................

మన హీరో గారికి ఒక డౌట్ వచ్చింది.

కోతులు, ఇతర జంతువులు చేసేవే నేను చేస్తున్నా...

మరి ఇప్పుడు చేస్తున్న పనులన్నీ, ఇంకోలా మార్చి చేస్తే ఎలా ఉంటుందని ఆలోచించాడు. అప్పటికి ఆ ఆదిమానవుడి దగ్గర ఐ– ప్యాడ్ గాని, ఐ–ఫోనుగాని లేదు. కరెంటూ లేదు. ఉన్నవల్లా రాళ్ళు, చెట్లు, పుట్టలు, పళ్ళు, ఆహారం, మిగతా జంతువులు.

తన బుర్రను ఉపయోగించి ఉన్న వస్తువులలో నుంచే తనకు కావల్సింది తయారు చేసుకొని వాడుకోవడం ఆరంభించాడు. అలా మొదలైన ప్రక్రియే ఈ క్రియేటివిటీ. దీనికే Lateral thinking, creativity thinking అని కూడా పేరు.

అందుకే, మానవ చరిత్రలోనే అన్నింటికన్నా అత్యంత ప్రాచీనమైన ప్రక్రియ సృజనాత్మకత.

**NONSENSE + COMMON SENSE = CREATIVITY**

సింపుల్‌గా ఆలోచిద్దాం.

ప్రపంచాన్ని మార్చిన వందమంది పేర్లు చెబితే, అందులోని 90మందిలో మీరు గమనించే లక్షణం 'కామన్‌సెన్స్'. నా దృష్టిలో కామన్‌సెన్స్‌ని పెంచుకోవడమే సృజనాత్మకత.

నిజానికి క్రియేటివిటీ అనేది మనకు ప్రాథమికంగా ఉన్న శక్తి. చదువుకునేటప్పుడు ఉన్న ఆ కాస్త సామర్థ్యాన్ని నాశనం చేసుకుని, అన్ని విధాలుగా షార్ట్ కట్‌లకు అలవాటు పడిపోతాం. కాని జీవితంలోనైనా, పోటీ పరీక్షలలోనైనా (ఐ.ఐ.టి, ఐ.ఏ.యస్) సృజనాత్మక శక్తి లేకపోతే నెగ్గుకు రావటం చాలా కష్టం.

సూర్యుని చుట్టూ భూమి తిరగడం, భూమి ఆకర్షణ శక్తి, ఇవన్నీ ఉన్న విషయాలే... కాని ఇంగిత జ్ఞానం ఉన్న వ్యక్తుల నుంచి మనకు తెలిసాయి. కొత్తగా ఆలోచించడం అంటే లేనిపోని ఊహలు, ఎక్కడో ఆలోచిస్తూ కూర్చోవడం కాదు, ఉన్న వాటి మీదే ప్రయోగం చేస్తూ తెలుసుకోవడం.

సమాచారం కావాలంటే ఇంటర్నెట్ నుంచి దొరుకుతుంది. కానీ ఆ జ్ఞానాన్ని తెలుసుకోవడంతో పాటు దాన్ని వాడుకునే శక్తి కావాలి.

**ఆ శక్తే సృజనాత్మకత.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kothagaa+Aaloochiddam**

* * *